
నిజామాబాద్ | కామారెడ్డి వార్త



# ఊరికి దూరం.. రైతుకు.. భారం





## అలంకారప్రాయంగా రైతు వేదికలు

- వెంటాడుతున్న సమస్యలు
- కొన్ని చోట్ల ప్రారంభానికి నోచుకోని వేదికలు
- లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి..

**నిజామాబాద్, ప్రభాతవార్త**

రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులను రైతులకు అందుబాటులో తీసుకురావడంతో పాటు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను క్షేత్రస్థాయిలో వివరించేందుకు దోహదపడేలా గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన రైతు వేదికలను నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. కొన్ని గ్రామాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, దీనిలో ఎంజీఎస్ఆర్ఈజీఎస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రతి రైతు వేదికకు రూ.22లక్షలతో అన్ని హంగులతో 2021లో నిర్మాణాలు చేపట్టారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతు వేదికలు రైతులకు అందుబాటులో నిర్మాణాలు చేపట్టకుండా, ఊరికి దూరంగా నిర్మించారు. దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా, కేవలం గ్రామ పంచాయతీల వరకే రావడంతో అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరూ రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో అలంకార ప్రాయాలుగా మారాయి. మరికొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోకపోవడం పై అధికారుల పనితీరు ఎలా ఉందో అద్దంపడుతోంది. మరికొన్ని చోట్ల రైతు వేదికలకు తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పలు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు. మరికొన్ని అధికారులు రాని సమయం చూసి, నర్సరీ వాచ్‌మెన్‌లకు విశ్రాంతి గది లాగా మారిపోయాయి. రైతుల వేదికల ద్వారా వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, రైతుల సమావేశాల ఏర్పాటు పంటల మార్పిడి పై రైతులకు అవగాహన సదస్సులు, బ్యాంకుల ద్వారా రుణాలతో పాటు రైతులకు కలిగే సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకోవాల్సిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా రైతులకు మెరుగైన సేవలందించేందుకు ఏఈఓలు అందుబాటులో ఉండేందుకు రైతు వేదికలో నీటి కొరత, మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల కరెంట్ సమస్యలు కూడా ఉన్నట్లు తెలిసింది. వాటి నిర్వహణ భారం మోయలేక ఏఈఓలు కొందరు అటువైపు రావడం మానేసినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీల వద్దనే రైతులను కలిసి వెళ్లిపోతున్నారని రైతులు వ్యయప్రయాసలకు ఓర్చివస్తే, అప్పటికీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు. ఫోన్‌లో సమస్యలు తెలుసుకొని రైతులకు సమాధానం చెబుతున్నారని తెలిసింది. దీంతో గ్రామాల్లో ఉన్న రైతు వేదికలు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారి పోయాయని, వాటిలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, రైతులకు నిత్యం అధికారులు రైతు వేదికలో అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

> **అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతువేదికలు రైతులకు అందుబాటులో చేపట్టకుండా చాలా చోట్ల ఊరికి దూరంగా నిర్మించారు. దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరూ రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారుల సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో అలంకార ప్రాయాలుగా మారాయి. మరికొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోక పోవడంపై అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరికొన్ని చోట్ల రైతు వేదికలకు తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పలు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు.**

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

**బీర్కూర్, ప్రభాతవార్త**



మండలంలోని దామరంచ, విరాపుర్, మల్లాపూర్ గ్రామాలలో వచ్చే ఆర్థిక సంవ్సరానికి కావలసిన పనులు గుర్తించడం కోసం గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉపాధి హామీ ద్వారా చేయదగిన పనుల జాబితాను వివరించి గ్రామ సభలలో సూచించిన పనులను అంచనాలు తయారు చేయుటకు నమోదు చేసుకోవడం జరిగింది. రైతులకు సంబధించిన బీడు భూములు సాగులోకి తీసుకుని వచ్చే పనులు, పొలాలలో చేపల చెరువులు త్రవ్వట, ఉమ్మడి భూములు అభివృద్ధి చేయుట, గ్రామ కంఠాల అభివృద్ధి పనులు, పంట కాలువల పూడిక తీయుట, నూతన పంట కాలువలు త్రవ్వట, పంటల తోటల పెంపకం, పశువుల కొట్టాల నిర్మాణం, పశువులకు కావాల్సిన గడ్డి పెంపకం, వాగులలో చెక్ డ్యాం లలో పూడిక తీయుట, గుట్టల్లో కందకాలు త్రవుట, నర్సరీ పెంపకం, మొక్కల పెంపకం తదితర పనుల లాంటి 262 రకాల పనులు గుర్తించుట కు చర్చించడం జరిగింది. ఇట్టి గ్రామ సభలలో అయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ లు, వైస్ ఎంపీపీ, ఏ పి ఓ అక్మల్, సాంకేతిక సహాయకులు సురేష్, భార్గవి, ఆయా గ్రామాల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సీనియర్ మేట్లు, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పిట్లం,నవంబర్05, ప్రభాతవార్త**



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అల్లాపూర్ సర్పంచ్ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అల్లాపూర్లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సాయ గౌడ్,ఉప సర్పంచ్ వెంకట్ కుమార్, సొసైటీ డైరెక్టర్ సాయిలు, సొసైటీ కార్యదర్శి హనుమాన్లు, తెరాస గ్రామ అధ్యక్షుడు రాములు,రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు అంబారెడ్డి,ఎంపీటీసీ సభ్యుడు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**మాక్లూర్, ప్రభాతవార్త**



మాక్లూర్ మండలంలోని కల్లేడి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించరు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాటాడుతూ ఆయిల్ ఫామ్ వేసుకోవాలని దాని ఉపయోగాలు వివరించారు. సబ్సిడీ పీఎం కిసాన్ ఈకేవైసి పై అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు ఎకరానికి రూ.లు 9650,అంతర పంటలకు సంవత్సరానికి రూ. 4200 ఖర్చు అవుతుందన్నారు. అలాగే డ్రిప్ సబ్సిడీ ఎస్సి,ఎస్టీలకు ఉచితమని, జనరల్ కు 80 శాతం,బిసిలకు 90 శాతం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయధికారి పద్మ,వ్యవసాయ విస్తర్ణధికారి ఉమాదేవి,ఉపసర్పంచ్ మనీష్ గౌడ్,రైతులు రమేష్,నవీన్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**బిక్కనూర్, ప్రభాతవార్త**

మండలంలోని జంగంపల్లి గ్రామంలో లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన కొత్త నరసింహులు అనే వ్యక్తి యూనియన్ల పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, తన వద్ద 50వేల రూపాయలు డిమాండ్ చేశారని, తాన వద్ద అన్ని డబ్బులు లేవని చెప్పడంతో జంగంపల్లి గ్రామంలో గ్రామానికి సంబంధంలేని వ్యక్తులను తీసుకువచ్చి రైతులు వరి ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు ఉన్న ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేయించి వారి వద్ద నుండి కూడా డబ్బులు వసూలు చేశాడని డిసిసిబి డైరెక్టర్ గొండ్ల సిద్ధిరాములు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు నిరుపేదలకు మాయా మాటలు చెప్పి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశాడని, రైతులు ధాన్యాన్ని ఎండబోసుకునేందుకు గుడిసెల స్థలానికి వెళ్ళగా వారిపై నర్సింలు దాడులకు పాల్పడ్డాడని, విషయం తెలిసి తాను సంఘటన స్థలానికి చేరుకోగా తనపై దాడికి యత్నించాడని, తిరిగి తనపై దుష్ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**భీంగల్ టౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా దూర విద్యలో డిగ్రీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్. సతీష్ తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు కోరడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 15 వరకు అప్లై చేసుకోవాలన్నారు. ఇంటర్ మీడియట్ పూర్తి చేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9848581970, 7382929801 మైబైల్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## పోడు భూముల సర్వే..

### ఏళ్లుగా నిరీక్షిస్తున్న రైతులకు పరిష్కారం



**పిట్లం,నవంబర్05,(ప్రభాతవార్త)**

ఏళ్ల తరబడి అటవీ భూముల్లో పోడు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం పోడు భూముల సర్వేను చేస్తుంది. గతంలో గ్రామస్థాయి అటవీ హక్కుల కమిటీల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించింది. ఈ దర ఖాస్తుల పరిశీలనలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పోడు భూముల సర్వేను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముందడి నారాయణరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రతిభ,సర్వేయర్ వెంకట్ సర్వేను నిర్వహించారు. వీరి వెంట గ్రామ వీఆర్ఏలు, గ్రామ రైతులు ఉన్నారు.

## అజమాబాధ్‌లో గ్రామసభ



**ఎల్లారెడ్డి, ప్రభాత వార్త**

ఎల్లారెడ్డి మండలంలోని,అంకుల్ పేట, అజామబద్ గ్రామములో శుక్రవారం ఎంపిడిఓ,గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో,ఉపాధి హామీ పనులపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి హామీ గ్రామ సభలో భాగంగా గ్రామపంచాయతీ ఆజామాబాద్ గ్రామసభనందు ఉపాధి హామీ 2023 24 బడ్జెట్ తయారీలో భాగంగా నూతన పనులు గుర్తించి సభలో ఆమోదించనైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎపిఓ,సక్కు బ్బాయి, గ్రామ పంచాయితీ, కార్యదర్శి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ప్రజలు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కామారెడ్డి ప్రతినిధి, ప్రభాతవార్త**




ధరణి టౌన్షిప్ల ప్లాట్లు, గృహాలు కొనుగోలు చేసి ప్రజలు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో శుక్రవారం ప్రీ బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఈ ధరణి టౌన్షిప్ ఉందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఇండ్ల నిర్మాణానికి ఈ స్థలం అనుకూలంగా ఉందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు రూ. 10,000 కలెక్టర్ కామారెడ్డి పేరు పై డిడి చెల్లించాలన్నారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు తమ వెంట ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వంటి గుర్తింపు పత్రాలు తీసుకురావాలని సూచించారు. ఉద్యోగులకు బ్యాంకుల ద్వారా ప్లాట్లు, గృహాల కొనుగోలుకు రుణ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. జాతీయ రహదారి 44 నెంబర్ సమీపంలో అడ్లూరు శివారులో ధరణి టౌన్షిప్లో ప్లాట్లు, గృహాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నవంబర్ 14 నుంచి 18 వరకు వేలం పాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి వేలం ప్రారంభమవుతుందని తెలిపారు. ధరణి టౌన్షిప్ల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మొదటి, రెండవ విడతలలో ప్లాట్లు కొనుగోలుకు ప్రజలు సహకారం అందించారని తెలిపారు. సమావేశంలో ధరణి టౌన్షిప్ జోనల్ మేనేజర్ రాందాస్, ఏవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుని అంత్యక్రియల్లో పాల్గొన్న జగన్

**సిరికొండ, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన. టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాండ్ల రాజేందర్ అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించారు. శుక్రవారం నిర్వహించిన. అయన అంత్యక్రియాల్లో బాజిరెడ్డి జగన్మోహన్ పాల్గొన్నారు. రాజేందర్ మరణం టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని జగన్ అన్నారు. పార్టీలకు అతితంగా అందరితో కలుపు గోలుగా ఉండే రాజేందర్. చిన్న వయస్సులో దురదృష్ట వశాత్తు నారోగ్యం బారిన పడి మరణించడం అయన కుటుంబానికి తీరని లోటన్నారు. రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. జగన్ వెంట జడ్పీటీసీ మాన్సింగ్ నాయక్, సిరికొండ సొసైటీ చేర్మెన్ గంగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తిరుమల్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్,మండల నాయకుడు కిషన్,స్థానిక సర్పంచ్ రాజరెడ్డి, పెద్దవాల్గొట్ సర్పంచ్ గద్దల దాస్, న్యావనంది సర్పంచ్ శ్రీనివాస్, రామడుగు సర్పంచ్ లక్ష్మీనర్సయ్య, మైలారం ఎంపీటీసీ సతీష్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సత్యశోధక్‌లో శకుంతల జయంతి వేడుకలు

**సిరికొండ, ప్రభాతవార్త**



ప్రపంచ ప్రసిద్ధ గణిత, కగోళ శాస్త్రవేత్త, రచయిత్రి శకుంతల దేవి 93 వ జయంతి వేడుకలను సిరికొండ మండల కేంద్రంలోని సత్య శోధక్ పాఠశాలలో ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతు. శకుంతల దేవి బాల్యం నుంచి గణితంలో అత్యంత ప్రతిభ కనబర్చి. ప్రపంచ వ్యాప్తంగా గణితావదానం నిర్వహిం చారని అన్నారు. గణన యంత్రం కంటే వేగంగా గణిత సమస్యలను పరిష్కరించి ప్రపంచ గిన్నిస్ బుక్కులో పేరు నమోదు చేసుకున్న ఘనత శకుంతల దేవికి దక్కుతుందని అయన కొనియాడారు. నిత్య జీవితంలో గణితంతో విడదీయరాణి బంధం పెనవేసుకున్నదని. అందువల్ల శకుంతల దేవిని స్ఫూర్తిగా తీసుకుని గణితం పట్ల ఉన్న భయాన్ని మనస్సు నుంచి తొలగించుకుని గణితంలో రానించాలని విద్యార్థులకు అయన సూచించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళారులకు అమ్ముకొని మోసపోవద్దు

**రెంజల్, ప్రభాతవార్త :**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటన్ని దళారులకు అమ్ముకొని, మోసపోవద్దని సర్పంచ్ ఏకర్ పాషా అన్నారు. మండలంలోని సాటపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంని శుక్రవారం రెంజల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి కొనుగోలు కేంద్రాల్లోనే, వరి ధాన్యాన్ని విక్రయించుకొని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి అయ్యేందుకై, ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు మరియు దళారులకు అమ్ముకొని ఆర్థిక ఇబ్బందులకు గురికా వద్దని, రైతులకు వారు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం ఎన్నో పధకలం ప్రవేశపెడుతూ, ప్రతి వరి ధాన్య గింజలును కొన టానికి సిద్ధంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, ఎంపిటిసి హైమద్, డైరెక్టర్ బుడ్డోల సాయిలు, రైతు నాయకులు చంద్రశేఖర్, కార్యదర్శి రాము, నాయకులు, రైతులు ,భూమయ్య ,సాయిలు, గంగారాం, నారాయణ, పోశెట్టి , లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర బీసీ వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు మండల వైద్యాధికారి సాయి సింధు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శీతాకాలం సందర్భంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వసతి గృహ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**రాజంపేట ప్రభాతవార్త**
రాజంపేట మండలంలోని గుండారం ప్రాథమిక పాఠశాలలో ఆర్.బి.ఎస్.కే తాడువా ఎం.హెచ్.టి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు వైద్యులు హరీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమస్య బట్టి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరికి ఆరోగ్యం గురించి మరియు పోషకాహారం గురించి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యభారతి ఉపాధ్యాయులు శోబ రాణి. స్వాతి. శివనంద. రచన. విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ గ్రామపంచాయతీగా భవానీపేట్

**మాచారెడ్డి ప్రభాతవార్త**
మాచారెడ్డి మండలంలోని భవానిపేట గ్రామం ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైందని మాచారెడ్డి ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా భవానీపేట సర్పంచ్ మద్దెల మాట్లాడుతూ తనకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీపీ లోయపల్లి నరసింహారావు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో గ్రామంలో గ్రామపంచాయతీ రైతువేదిక పల్లె ప్రకృతివనం ఇలాఅన్ని పనులు చేసుకున్నామని జిల్లా నుండి కేరళలోని కొచ్చిన్‌కు మూడు రోజులపాటు శిక్షణకు ఎంపిక కావడంపట్ల ఎంపీడీవో బాలకృష్ణ, గ్రామస్తులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో, మాచారెడ్డి ఏపీవో, సాయిబాబా, భవానీపేట్ ,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, కారోబార్, గ్రామపంచాయతీ, సిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక



**ఎల్లారెడ్డి ప్రభాతవార్త**
ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని విద్యుత్ ఉద్యోగుల నూతన కార్యవర్గం శుక్రవారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని వికెవి ఫంక్షన్ హాల్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ ఉద్యోగుల నూతన అధ్యక్షులుగా పి శశాంత్ రెడ్డి ఉపాధ్యక్షులుగా,మల్లయ్య సెక్రటరీ జనరల్ సెక్రెటరీగా నూతన కార్యవర్గమును జిల్లా విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షులు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించి నందుకు ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో విద్యుత్ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన సేవలు అందిస్తానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రం లోని ఆయా మండలాల విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాసానికి జిల్లా కమిటీ శుభాకాంక్షలు



**నిజామాబాద్, ప్రభాతవార్త**
కాసాని గానేశ్వర్ టీ ఎస్ టీ డి పి అధ్యక్షులు గా ఏంపిక అయినా సందర్భంగా నిజామాబాదు,సాయి నగర్ -2 ముదిరాజ్ సంఘ అధ్యక్షులు :-కే. మలేష్ , ఉప అధ్యక్షులు :-బి.టీఎస్ కత్రాములు గారు, జనరల్ సెక్రటరీ :-జి. శేఖర్ , మరియు సంఘ సభ్యులు అభిందనాలు తెలిపారు.

## రైతులకు అవగాహన



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో శుక్రవారం రైతులకు కేంద్ర సమగ్ర చీడపీడల సంస్థ హైదరాబాద్ ( సీఐపీఎంసీ) అధ్వర్యంలో వరి - పొలం బడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి శ్రీమతి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వరి పంటలో చేపట్టాల్సిన సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులు, పంటలో మిత్ర పురుగుల ఆవశ్యకత, శత్రు పురుగుల నివారణ గురించి రైతులకు వివరించారు. అలాగే కామారెడ్డి డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి అపర్ణ మాట్లాడుతూ రైతులు ఏక పంట కాకుండా వివిధ రకాల పంటల్ని పండిచడం వల్ల చీడపీడల ఉధృతి తగ్గుతుందిన్నారు, కేంద్ర సమగ్ర చీడపీడల సంస్థ హైదరాబాద్ నుండి వచ్చిన డా. కృష్ణారెడ్డి ఐపిఎం కిట్ ల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐపిఎంసి అధికారులు శ్వేత, ఎపిపిఓ సుధ, వ్యవసాయ అధికారి పవన్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, రవి, అనంద్, అఖిలేష్, రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య గంప రాజమ్మకు అంతిమ వీడ్కోలు

■హాజరైన స్పీకర్, మంత్రి, ఎమ్మెల్యేలు
■జనసంద్రమైన బస్వాపూర్ గ్రామం





**బిక్కనూర్,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి గంప రాజమ్మ అంతిమ వీడ్కోలు శుక్రవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో స్థానిక వైకుంఠధామంలో జరిగాయి. ఆశేష జనవాహిని అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర ప్రత్యేక వాహనంలో ప్రారంభమైంది. రాజమ్మ అంతిమ చూపు కోసం నియోజకవర్గ నుండి వేలాదిమంది హాజరై అంతిమయాత్రలో పాల్గొన్నారు. తీవ్ర దుఃఖం మధ్య ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తన మాతృమూర్తి చితికి నిప్పంటించారు. అంతకుముందు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజుల సురేందర్, ఎంపీ బీబీ పాటిల్, నిజామాబాద్ జడ్పీ చైర్మన్ విట్టల్ రావు, కామారెడ్డి జడ్పీ చైర్మన్ శోభ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ ఎమ్మెల్సీ రాజేశ్వర్, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముజీబోద్దిన్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున అభిమానులు, గ్రామస్తులు అంతిమయాత్ర పూర్తయ్యేంతవరకు ఉన్నారు. దీంతో బస్వాపూర్ గ్రామం జనసాంద్రంగా మారింది. అంతిమయాత్ర కొనసాగుతున్నంతసేపు గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగింది.

# మిల్లర్ల చేతిలో నలిగిపోతున్న రైతు

### తరుగు పేరుట మోసం

**ఎల్లారెడ్డి ప్రభాత వార్త**
దేశానికి వెన్నుముక రైతు పేరుకు చెప్పుకోవడానికి కానీ రైతు ఎప్పుడూ తాను పండించిన పంటకు సరైన మద్దతు ధర అందక కూలీలకు సమయానికి డబ్బులు చెల్లించక ఎప్పుడు నలిగిపోతూ ఎంతో కష్టపడి ఆరుగాలం శ్రమించి పంట పండించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరపెట్టి విక్రయం జరిపితే ప్రభుత్వం అందించే 40 కిలోల బ్యాగుకు 42 కిలోల పైచిలుకు బరువు జోకడంపై రైతులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దు అని ప్రభుత్వం చెప్తున్న మాటలు రైతుకు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. బస్తాకు రెండు కిలోల తరుగు పెట్టడం ద్వారా అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి పంట పండించిన రైతుకు కళ్ళల్లోంచి కన్నీరు కాక రక్తం కారుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం మారపెట్టి మ్యాచరు వచ్చేవరకు ఎండబెట్టి సీరియల్ వచ్చే వరకు నిల్చొని డబ్బులు వచ్చే వరకు వేచి చూసి వరకు రైతు జీవితం మూడు నెలల సమయం పడుతుంది. పంట పండించడానికి నాలుగు నెలల వ్యవధిపడితే, పండిన పంటను కొనుగోలు కేంద్రం నుంచి విక్రయించుకోవడానికి,సుమారు, రెండు



నెలల,డబ్బులు రావడానికి నెల సమయం పడుతుంది. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వదిలి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యమును త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు పక్షం రోజుల్లో తాము విక్రయించిన ధాన్యం డబ్బులు తమ ఖాతాలో జమ చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యమా లేక కావాలని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఆరితే దళారులకు లాభమా అనే దానిపై రైతులు ఒక్కిరిబిక్కిరవుతున్నారు.

## ఘనంగా పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



**నిజాంసాగర్ నవంబర్ 4, ప్రభాతవార్త:**
నిజాంసాగర్ మండల కేంద్రంలోని స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాపూర్ కుషాల్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ ను ఏర్పాటు చేసి విద్యార్థులు పిఆర్ టియు నాయకులు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మనకోసం మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు పట్లోళ్ల కిషోర్ కుమార్ పంపించిన పరీక్ష ప్యాడ్లు లను పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు కలకొండ నారాయణ, పిఆర్ టియు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ గౌడ్, సంతోష్ కుమార్ ,జిహెచ్ఎస్ ఇంచార్జీ హెచ్ఎం వెంకటేశం లు కలిసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 460 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు జిల్లా నాయకులు అమర్ సింగ్ సురేందర్, అజయ్, పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నలకు సరైన సమాధానం లేకుంటే సవరణ చేయాలి

### డిప్యూటీ కమిషనర్ పి.ఎల్.వెస్లీ



**ప్రభాతవార్త ప్రతినిధి కామారెడ్డి**
జాతీయ పంచాయతీ అవార్డులకు సంబంధించి ఆన్లైన్లో పొందపరిచిన సమాచారానికి సంబంధించి ప్రశ్నపత్రాలను తుది పరిశీలన చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ పి.ఎల్.వెస్లీ తెలిపారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీ అవార్డ్స్ కు సంబంధించి తొమ్మిది టీంలతో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రశ్నలకు సరైన సమాధానం లేకుంటే సవరణ చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జెడ్పి సీఈవో సాయ గౌడ్, డిపిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఉపాధిహామీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభం



**నిజాంసాగర్ నవంబర్ 4, ప్రభాతవార్త:**
నిజాంసాగర్ మండలంలోని మగ్దూంపూర్ గ్రామంలో గున్కుల్ సింగల్ విండో ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో చైర్మన్ వాజిద్ అలీ పూజలు నిర్వహించి టెంకాయ కోట్టి వరి ధాన్యంను తూకం చేసి కోనుగోలు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో సిబ్బంది భాస్కర్, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ సింగల్ విండో డైరెక్టర్లు బషీర్, కృష్ణారెడ్డి, రైతులు నాయకులు శీలం సాయిలు, గూల గంగారాం, తదితరులు పాల్గోన్నారు.

## పొద్దున ప్రారంభం.. రాత్రికి చోరీ

**నిజామాబాద్ క్రైం, ప్రభాతవార్త**
గ్రాండ్‌గా సెల్‌ఫోన్ షోరూం ప్రారంభించగా 24 గంటల్లోనే చోరీ ఘటన నిజామాబాద్‌లో కలకలం రేపింది. జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. గురువారం ప్రారంభించిన సెల్‌ఫోన్ షో రూంలో రాత్రివేళ చోరీ జరగడం గమనార్హం. షట్టర్లను రాడ్లతో పైకి లేపి, తాళాలు ధ్వంసం చేసి దుండగులు అందినకాడికి ఊడ్చుకెళ్లారు.ఆర్మూర్ - నిజామాబాద్ ప్రధాన రోడ్డు పక్కనే భారీ చోరీ ఘటనతో స్థానిక వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.పోలీస్ శాఖలో సిబ్బంది మునుగోడు ఉపఎన్నిక,రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రల బందోబస్తుకు వెళ్లడం, పెట్రోలింగ్ సిబ్బంది లేని సమయంలో ఈ చోరీ జరిగింది. సెల్ ఫోన్ షోరూమ్‌లో ఎన్ని మొబైల్స్ చోరికి గురయ్యాయి, వాటి విలువ ఎంత అనేది విచారణ తర్వాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి క్లూస్‌టీంను రప్పించి విచారిస్తున్నారు. అందుబాటులో ఉన్న %జజ% కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.




## మునుగోడులో బీజేపీ జెండా ఎగరడం ఖాయం



**ధర్పల్లి, ప్రభాతవార్త**
ధర్పల్లి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి మాట్లాడుతూ... మునుగొడులో ఓడిపోతామనే భయంతోనే ఈటల రాజేందర్ కాన్వాయ్ పై తెరాస నాయకులు భౌతిక దాడులకు పాల్పడున్నారని ఆయన విమర్శించారు. తమపై దాడికి దిగడం పిరికిపందా చర్యగా అభి వర్ణించారు. తెరాస నాయకులు ఎన్ని కుట్రలు పన్నిన,ఎంత భయ బ్రాంతులకు గురిచేసిన మునుగుడులో గెలిచేది బీజేపీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాదాసు గుప్తా, కర్క గంగారెడ్డి, కర్క పెద్ద బాల్రెడ్డి, మైపాల్ యాదవ్, నరేష్ గౌడ్, చెలిమెల నవీన్, ఎడ్ల గంగాధర్,శేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**నిజంసాగర్, ప్రభాతవార్త**
నిజంసాగర్ మండల కేంద్రంలోని స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శుక్రశారం పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాపూర్ కుషాల్ జన్మదిన వేడుకలు పిఆర్టియు నాయకులు ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కిషోర్ పంపించిన పరీక్ష ప్యాడ్లను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు నాయకులు అమర్ సింగ్, సురేందర్, అజయ్, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ధర్పల్లి, ప్రభాతవార్త**
ధర్పల్లి మండలంలోని హొన్నాజిపేట్, నడిమి తండాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు దళారుల చేతుల మోసపోవద్దనే ఉద్దేశంతో రైతులు పండించిన చోటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందిస్తున్నారని ఆమె అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారని ఆమె కొనియాడారు. ఇన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు ఎప్పుడు అండగా నిలవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భగవాన్ రెడ్డి, ఉప సర్పంచ్ మద్దికుంట మహేష్,ఏపీఎం సునీత,సిసి శ్రీనివాస్, వివోఏ బేతి లతారెడ్డి,మహిళ మండలి సబ్యులు సత్తెవ్వ, మమత, రాజమణి, విడిసి ఛైర్మన్ రాఘవేందర్, సొసైటీ డైరెక్టర్ పోతరాజు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.